ఏపీసీసీ ఓబీసీ సదస్సుకు తరలిరండి

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరు ఏటుకూరు రోడ్డు వివాహ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగే ఏపీసీసీ ఓబీసీ సదస్సుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలోని బీసీలు తరలిరావాలని ఆ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్తారన్నారు. కావున పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కాపు సాధికారిక చైర్మన్ రేమిని శేట్టి హనుమంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పాకుల కృష్ణారావు చౌదరి, తాడేపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్, నాయకులు గోలి సాంబశివరావు, ఇష్టంశెట్టి శివాజీ పాల్గొన్నారు.

పెళ్లి కానుక అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణ 27వ వార్డు మన్యెం వారి బజారు, పోతినేని మోహన్ రావు-వరలక్ష్మి దంపతుల కుమార్తె కీర్తి-సాయి కిరణ్‌ల వివాహానికి హాజరైన టీడీపీ నాయకులు వారికి నారా లోకేష్ పంపిన పెళ్ళి కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు దామర్ల రాజు, మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, కారంపూడి అంకమ్మరావు, మున్నంగి శివ శేషయ్య, మాజేటి సూర్య వేణుగోపాల కృష్ణ శ్రేష్ఠ, రంగిశెట్టి నరేంద్ర, కోసూరి రాజశేఖర్, విన్నకోట శ్రీనివాసరావు, కోగంటి బాబి తదితరులు పాల్గొన్నారు.

రేపు పూలే విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో ఆదివారం బహుజన ఉద్యమనేత, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే నూతన విగ్రహావిష్కరణ జరుగునని ముదిరాజ్ ఐక్యమహాసభ వ్యవస్థాపకులు మాకాని రమేష్, మాలమహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు సంయుక్తంగా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాసనమండలి చీఫ్ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, బీసీ నాయకుడు శ్రీనివాసరావు, పలువురు బీసీ నాయకులు పాల్గొంటారని తెలిపారు.

సెలెవిడా వెల్‌నెస్ ప్రారంభించిన డాక్టర్ రెడ్డీస్

గుంటూరు: గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్, తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ స్పాస్ వెల్‌నెస్ లిమిటెడ్ ద్వారా మధుమేహ రోగుల కోసం తన మొదటి డైరెక్ట్-టు-కన్స్యూమర్ ఇ-కామర్స్ వెబ్‌సైట్ 'సెలెవిడా వెల్‌నెస్'ని ప్రారంభించామని ప్రకటించింది. టైప్ 2 డయాబెటిక్, ప్రీ-డయాబెటిక్ వ్యక్తుల కోసం వ్యక్తిగతీకరించిన డయాబెటిక్ సంరక్షణ అందించేందుకు 'సెలెవిడా వెల్‌నెస్' ఒన్-స్టాప్ పరిష్కారంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. డయాబెటిక్ రోగి రోజువారీ పోషకాహార అవసరాన్ని చూసుకునే, అదే సమయంలో రోజులో మొత్తం పూర్తి సందర్భానికి గతిన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను అందించేందుకు వెబ్‌సైట్ సెలెవిడా శ్రేణి ఉత్పత్తులను, అలాగే ఇతర థర్డ్ పార్టీ బ్రాండ్‌లు అంటే, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్, పానీయాలు, భోజనం రీప్లేస్‌మెంట్ మొదలైన వాటిని హోస్ట్ చేస్తుంది. ఉత్పత్తులు వాటి పోషక కూర్పుపై కఠోరమైన శ్రద్ధతో కూడిన అధ్యయనంతో, కఠినమైన ఉత్పత్తి ఎంపిక ప్రక్రియ తర్వాత ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉంచుతారు. వెబ్‌సైట్‌లో పేర్కొన్న ఉత్పత్తులను ప్రస్తుతం భారతదేశం వ్యాప్తంగా 18,000 కన్నా ఎక్కువ పిన్ కోడ్‌లకు సేవలు అందించనున్నారు.

దీపావళి షాపోత్సవ్ 2023ని ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్

గుంటూరు: భారతదేశంలో స్వదేశీయంగా అభివృద్ధి చెందిన ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క డిజిటల్ బీ2బీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ అయిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్, తమ బీ2బీ సభ్యుల కోసం దీపావళి షాపోత్సవ్‌ను ఈ నెల 25 నుండి నవంబర్ 12 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 'బోలో ఫైదే కి బోలి' అనే ట్యాగ్‌లైన్‌తో జరిగే ఈ వార్షిక విక్రయం మొత్తం 26 స్టోర్‌లలో అలాగే ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్‌లో అందుబాటులో ఉంటుంది. తమ ట్యాగ్‌లైన్‌కు అనుగుణంగా, దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈ సీజన్‌లో అతిపెద్ద డీల్‌లను వేడుక చేసుకుంటుంది.

వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలోని తడికలబడి ప్రాంగణంలో తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ వారి ఆధ్వర్యంలో యంగ్ జనరేషన్ టీమ్ ముగ్గురు వికలాంగులకు ట్రై సైకిల్స్, 150 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ యంగ్ జనరే షన్ టీమ్ చేస్తున్న సేవాకార్యక్రమాలకు అభినందనలు తెలియజేశారు. ఇదే రీతిలో ప్రభుత్వం వికలాంగులకు పింఛన్లు, వారికి అవసరమైన వసతులు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కఠారి హరీష్, చైతన్య కాలేజ్ ప్రిన్సిపల్ సునీల్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈఓ జె.మోహనరావు అధ్యక్షతన మహర్షి వాల్మీకి జయంతి శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వుల మేరకు మహర్షి వాల్మీకి జయంతి జరిపించడం ఆనందంగా ఉందని అన్నారు. బోయవాడిగా ఉన్న వాల్మీకి సంస్కృతంలో రామాయణం రచించి శ్రీ రాముడి జీవితాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పరిపాలనా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడికొండ : శాఖ గ్రంథాలయం, మహిళా గ్రంథాలయం ఆధ్వర్యంలో శనివారం వాల్మీకి జయంతి ఘనంగా జరిగింది. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి రచనలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయాధికారి గింజుపల్లి శ్రీనివాసరావు, అవిరేని మల్లేశ్వరి, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, పులి హనుమయ్య, నండూరి చలపతిరావు, జి. సత్యనారాయణ, ఎస్.అప్పారావు, రంగారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

తాడేపల్లిలో ఫ్లెక్సీల కలకలం

విశాలాంధ్ర-తాడేపల్లి : బైపాస్ రోడ్డులో ఫ్లెక్సీల కలకలం రేగింది. ప్రజాధనాన్ని దోచివేసిన తండ్రి కొడుకులు అంటూ అవినీతి చక్ర వర్తులు నారా చంద్ర బాబు నాయుడు, లోకేష్‌లు ఈ అబ్బా కొడుకులను తరిమికొట్టె రోజులు వస్తున్నాయని ఫ్లెక్సీలు వెలిసాయి. పేదల బ్రతుకుల్లో వెలుగులు తెచ్చిన జగన్ అన్నన్ని మళ్ళీ గెలిపిద్దాం అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఏపీ వీర వసంత దివ్యాంగుల సంఘము వారి పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో టీడీపీ నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. తక్షణమే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు.

వాల్మీకి జీవితం నేటి తరానికి స్ఫూర్తి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వాల్మీకి మహర్షి జీవితం నేటి తరానికి గొప్ప స్ఫూర్తినిస్తుందని జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి అన్నారు. ఆది కవి, రామాయణ మహాకావ్య రచయిత మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకొని శనివారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తంతో కలసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి పూర్వ జీవితాన్ని ప్రస్తావించారు. కుటుంబ వ్యవస్థ చిన్నదైపోతున్న నేటి తరుణంలో ఏడాదికి ఒకమారు వాల్మీకి జయంతిని నిర్వహించుకోవడం వల్ల ఆ గొప్ప మహర్షి జీవిత సత్యాలు గుర్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యాన్ని కవియిత్రి మొల్ల తెలుగులో చక్కగా అనువదించారని తెలిపారు. సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ ఎలా వుండాలి, కష్టాలు కలిగినపుడు ఎలా జీవనాన్ని గడపాలి అనే అంశాలు వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యం వల్ల తెలుస్తుందన్నారు. రామాయణ మహా కావ్యంలోని అంశాలను విద్యార్థులకు చిన్న చిన్న పుస్తకాలుగా రచించి అందించగలిగితే పురాణ ఇతిహాసం తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లైబ్రేరియన్ నాగమణి, ఏపీ అరె-కాటిక/కాటిక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కే.శివరాం బాబాజీ మహర్షి వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణ మహాకావ్యం గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో డిఆర్ఓ చంద్ర శేఖర రావు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మధుసూధన రావు, పంచాయితే రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఎస్.ఈ బ్రహ్మయ్య, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్స్ భిక్షాలు, భవానీ, శారద రాణి, బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలను చూస్తే భయపడిపోతున్న జగన్ : రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్‌లో అక్రమాలు, దౌర్జన్యాలను అడ్డుకుంటున్న టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నేడు సంఘీభావ ప్రదర్శనలు చేయటానికి యత్నిస్తున్న టీడీపీ కార్యకర్తలను చూసి జగన్ రెడ్డి భయపడుతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. టీడీపీ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన "నిజం గెలవాలి" కార్యక్రమానికి మద్దతుగా శనివారం లాడ్జి సెంటర్‌లో అంబెద్కర్ విగ్రహం వద్ద శాంతి యుతంగా సంఘీభావ కార్యక్రమంకు కోవెలమూడి రవీంద్ర పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం ఉదయమే పోలీసులు హౌస్ అరెస్టు చేశామని కార్యక్రమం నిర్వహించటానికి వీలేదంటూ కోవెలమూడిని, పార్టీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీనిని నిరసిస్తూ రోడ్డు పైనే పెద్దఎత్తున నినాదలు చేసారు. కసుకుర్తి హనుమంతరావు, ఇతర టిడిపి నేతలను పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద పోలీసులు అరెస్టు చేసారు. ఈ సందర్భముగా కోవెలమూడి మీడియాతో మాట్లాడుతూ సంఘీభావ ప్రదర్శన పెడితే తెల్లవారుజాము నుండే పోలీసులు తమ నివాసం వద్ద పడిగాపులు కాస్తుతున్నారని ఎద్దేవా చేసారు. భువనేశ్వరమ్మ మీద కొంత మంది అవాకులు చవాకులు పేలుతున్నారని, 5నెలల తరువాత వారి పరిస్థితి ఎలా ఉండబోతుందో వారి ఊహకే వదిలేస్తున్నామన్నారు. కనపర్తి శ్రీనివాస్ రావు, ఈరెంటి వర ప్రసాద్, సుఖవాసి శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, ఉప్పదల సాంబ, వడ్లమూడి వెంకటేశ్వరావు, కురంగి శ్రీనివాస్, దాసరి జ్యోతి, మూలక సత్యవాణి, శివజ్యోతి, తదితరులు అరెస్టు అయ్యారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు

విశాలాంధ్ర-తాడేపల్లి : మణిపాల్ హాస్పిటల్ దేశంలోనే రెండవ అతిపెద్ద హెల్త్‌కేర్ సర్వీస్ ప్రొవైడర్, తాడేపల్లి పరిసర ప్రాంతంలో క్యాన్సర్ సంబందింత వ్యాధులను గుర్తించదానికి ఆంకాలజీ బస్సు సర్వీస్ క్యాంపులను విజయవంతంగా నిర్వహిస్తోందని మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి అన్నారు. భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత సాధారణమైన క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ అని, ముందస్తుగా గుర్తించకపోతే, చికిత్స మరింత కష్టం అన్నారు. జీవనశిలి మార్పులపై మహిళల్లో అవగాహన కల్పించడం వల్ల ఈ ట్రెండర్ పూర్తిగా తిప్పికొట్టవచ్చునని మణిపాల్ హాస్పిటల్ అభిప్రాయపడింది. క్యాన్సర్ దాని చికిత్స అవగాహన కల్పించేందుకు ప్రకాశం, గుంటూరు వంటి పొరుగు జిల్లాల నలుమూలల గుండా ప్రయాణిస్తూ ఐదు సంవత్సరాలుగా నడుస్తున్న ఆంకాలజీ బస్సు సర్వీస్‌ను కలిగి ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము. అవగాహన కల్పించడంతో పాటు, సరైన రోగ నిర్ధారణ, చికిత్స అందించడం ఆసుపత్రులకు అత్యవసరం. దీనిని రెండు విధాలుగా సాధించవచ్చు. ఒకటి సాధారణ క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, 3డీ డిజిటల్ మామోగ్రఫీ టోమోసింథసిస్తో ప్రారంభ రోగ నిర్ధారణ. మణిపాల్ హాస్పిటల్, ఆంకాలజీ బస్సు సర్వీసుల ద్వారా ఈ సేవలను అందించడంలో నాయకత్వ పాత్ర పోషించదానికి సిద్ధంగా ఉందని డాక్టర్ కంటిపూడి తెలిపారు.

వడ్లమూడి కోటయ్య చౌదరి చారిటీస్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర, తెనాలి : ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వడ్లమూడి కోటయ్య చౌదరి చారిటీస్, తెనాలి వారు గత 27 సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం అందజేస్తుందని తెనాలిలో ప్రముఖ న్యాయవాదిగా పేరు పొందిన వడ్లమూడి కోటయ్య చౌదరి ఈ ట్రస్టు నెలకొల్పి పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారని ఆయన చిరస్మరణీయులని పేర్కొన్నారు. గౌరవ అతిథి డా.రామారావు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహాలు ఇస్తున్న ట్రస్టు కృషిని అభినందించారు. సమాజంలో తగ్గిపోతున్న విలువలు పెంపొందించుకోవడానికి ప్రాథమిక విద్య నుండి సామాజిక సఖ్యత, సామాజిక సేవ గురించి బోధించాలని చెప్పారు. ఈ సంవత్సరం 92 మంది విద్యార్థులకు 15 లక్షల ఉపకార వేతనాలను ఇచ్చారని చెప్పారు. ట్రస్ట్ ఆశయాలను అభినందించారు. కార్యక్రమంలో వడ్లమూడి గోవర్ధనరావు, ట్రస్టు సభ్యులు బసవప్రసాద్, బసవరావు, విద్యార్థులు, ట్రస్టు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

కొత్త తరహా మోసానికే బస్సు యాత్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సామాజిక సాధికారతా న్యాయం పేరుతో వైసీపీ చేపట్టిన బస్సు యాత్ర బడుగులను కొత్త తరహా మోసం చేయడానికి మాత్రమేనని టిడిపి జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ హత్యలు, ఆర్థిక నేరాలు చేయడంలో దిట్ట అని అందుకనే జైల్‌లో ఉన్న చంద్రబాబు రక్షణపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయని అన్నారు. రాజమండ్రి జైల్లో ఉన్న చంద్రబాబు ఆరోగ్యంపై తీవ్ర అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం, భద్రతపై విచారణ జరపాలి : ధూళిపాళ్ళ

చంద్రబాబు అరెస్టులో, ఆయన ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రభుత్వం యొక్క కుట్ర ఉందని దీనిపై సమగ్రమైన విచారణ జరపాలని మాజీ శాసనసభ్యులు, సంగండైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎసిబి జడ్జికి రాసిన లేఖలోని అంశాలు మాకు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. చంద్రబాబు ఆరోగ్యం, ఆయన భద్రత గురించి తెలుగుజాతి ఆందోళన చెందు తుందన్నారు. జైలులో చంద్రబాబు రక్షణపై అనుమానాలు తేటతెల్లమైంది. వైద్యులు చంద్రబాబును పరీక్షించి జైలు అధికారులకు ఇచ్చిన రిపోర్టులు ఎసిబి జడ్జికి పంపడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ నేతల ఒత్తిడులతోనే ఇవన్నీ జరుగుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో దేగల ప్రభాకర్, కంచర్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం మంగళగిరి అర్బన్‌కు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశారు. అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, అడిషనల్ కమిషనర్ హేమమాలిని జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్బన్ పరిధిలో పోలింగ్ బూత్ నెంబర్ 142 నుంచి 201 వరకు పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. అర్బన్ పరిధిలోని ఆయా పోలింగ్ బూతులు వద్ద ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు ఉన్న ఎడల ఓటర్లు డిసెంబర్ 9వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫారం-6, 7, 8ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో బాబురావు, ఆర్ఐ యశోదరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు తనిఖీ చేసుకోవాలి : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల అయిన నేపథ్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నియోజకవర్గంలో ఉన్న ఓటర్లు తమ ఓటు ఉందొ లేదో మరో సారి తనిఖీ చేసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ కోవెలమూడి రవీంద్ర తెలియజేశారు. శనివారం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నూతన ఓటర్ల జాబితాను పార్టీ నేతలతో కలిసి కోవెలమూడి పరిశీలించారు. డివిజన్ అధ్యక్షులకు ముసాయిదా ఓటర్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా కోవెలమూడి మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ బూత్ ఏజంట్ వద్ద ఓటర్ల జాబితా ఉన్నదని, ఓటు లేక పోతే కొత్త ఓటు నమోదుకు టీడీపీ నాయకులు సహాయం అందిస్తారని తెలిపారు. 2024 ఎన్నికలకు ఓటు నమోదుకు ఇదే చివరి అవకాశమని, ప్రజలందరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.

ఆదరణ లేని 'సామాజిక సాధికార యాత్ర'

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీ చేపట్టిన 'సామాజిక సాధికార యాత్ర'కు ఆదరణ కరువైందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నారు. గుంటూరు నగరంలోని ఒక హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక సాధికార యాత్ర బస్సుపై జగన్ ఫొటోకంటే డాక్టర్ సుధాకర్, కోడికత్తి శ్రీను, అనంతబాబు చేతిలో డోర్ డెలివరీ కాబడిన సుబ్రహ్మణ్యం ఫొటోలతో బస్సును తిప్పితే యాత్రకు వన్నె వచ్చి ఉండేదని అన్నారు. రాష్ట్రంలో అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన జగన్‌మోహన్ రెడ్డి ఆయా కార్పొరేషన్‌ల చైర్మన్‌లకు కుర్చీలు వేయడం మరిచారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కులం, మతం చూడమని చెప్పి అధికారం చేపట్టిన తరువాత కుల ప్రస్తావన లేకుండా పరిపాలన చేసే పరిస్థితి లేదని అన్నారు. తెలంగాణాలో జరిగిన సంఘటనకు సంబంధించి మంత్రి అంబటి రాంబాబు ఆంధ్రప్రదేశ్‌లో కులాల మధ్య చిచ్చుపెట్టాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సీఎం సొంత జిల్లాలో నీరు లేక రైతులు, ప్రజలు ఇబ్బందులుపడుతుంటే దానిపై దృష్టి సారించకుండా అనవసర విషయాలను తీసుకువచ్చి ప్రజల మెదళ్లను కలుషితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్ముతున్నారని, దీని కారణంగా పేద, మధ్యతరగతి వారు చనిపోతున్నారని, మా అధ్యక్షురాలు మద్యం విషయంలో లేవనెత్తిన ప్రశ్నలకు అధికార పార్టీ నేటికి సమాధానం చెప్పలేదన్నారు. విశ్వవిద్యాలయాల్లో 3 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. టోఫెల్ పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని, రాష్ట్రంలో వనరులు, ప్రతి అవకాశాన్ని పక్క రాష్ట్రాల వ్యక్తులకు ప్రాజెక్టుల పేరుతో కట్టబెట్టుతున్నారని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, ఈదర శ్రీనివాసరెడ్డి, చిరుమామిళ్ల అశోక్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం సమావేశ మందిరం నందు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ఏసీ) కె.ఝాన్సీలక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ ఎం.సీతా రామయ్య, లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, ఎన్.నాగిరెడ్డి, టైపిస్టు కె.శ్రీనివాసరావు, జి.రాజేష్, జూనియర్ అసిస్టెంట్ వై.బ్రహ్మయ్య, జి.శ్రీనివాసులు, ఎం.సంజయ్, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

అవగాహనతోనే పక్షవాతం నివారణ

నేడు 'ప్రపంచ పక్షవాతం' దినోత్సవం



ఏపీ న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ.పి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ వ్యాప్తంగా 25 సంవత్సరాలు కంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి వారి జీవితకాలంలో స్ట్రోక్ వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఒక కోటి 20లక్షలు మంది పక్షవాతం (స్ట్రోక్)తో బాధపడుతున్నారు. 65లక్షలు మంది మరణిస్తు న్నారు. ప్రపంచంలో 11 కోట్లకు పైగా ప్రజలు పక్షవా తంతో జీవిస్తున్నారు. ప్రతి సంవత్సరం సుమారు సుమారు 18 లక్షల మంది స్ట్రోక్‌తో బాధపడుతున్నారు. తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో స్ట్రోక్‌లు 100శాతానికి పైగా పెరిగాయి. ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా పక్షవాతం పట్ల అవగాహన కల్పించే నిమిత్తం పక్షవాతం లక్షణాలు, నివారణ చర్యలు గురించి ప్రముఖ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ మాటల్లో...

స్ట్రోక్ లక్షణాలు : సకాలంలో పక్షవాత లక్షణాలను గుర్తించడం చాలా ముఖ్యం. దీనికొసం ఒక సాధారణ పరీక్షను ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగిస్తున్నారు. సమతుల్యత కోల్పోవడం, తలనొప్పి రావడం, చూపు మసకబారటం, మూతి వంకరపోవడం, చేయి, కాలు చచ్చుపడిపోవడం, మాటలో తేడా రావటం, సమయానికి హాస్పిటల్‌కు తీసుకెళ్లగలిగేతే పక్షవాతాన్ని సాధ్యమయినంత వరకు నివారించవచ్చు.

బ్రెయిన్ స్ట్రోక్ నివారణకు చర్యలు : ఈ దశలను అనుసరించడం ద్వారా బ్రెయిన్ స్ట్రోక్‌ను నివారించవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం, ధూమపానం మానుకోవడం వలన, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం, ఒత్తిడి/నిరాశ, అనారోగ్యకరమైన ఆహారం, ఆల్కహాలు తీసుకోకుండా ఉండటం వలన, రెగ్యులర్ శారీరక శ్రమ ఉండేలా చూసుకోవడం.

పక్షవాత నివారణకు లలితా హాస్పిటల్స్ ఎన్నో అవగాహన కార్యక్రమాలు

ఏపీ న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంతటా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. అలాగే లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారి అంకినీడు స్ట్రోక్ సెంటర్ భారతదేశపు మొట్ట మొదటి సర్టిఫైడ్ అడ్వాన్స్‌డ్ స్ట్రోక్ సెంటర్‌గా గుర్తింపు పొందింది. 2008 సంవత్సరం నుంచి క్రమం తప్పకుండా వరల్డ్ స్ట్రోక్ డే అవగాహన కార్యక్రమాలను జరుపుతుంది. లలితా హాస్పిటల్ ప్రాంగణంలో అక్టోబర్ 23వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఉచిత స్ట్రోక్ స్క్రీనింగ్ పరీక్షలు, పీజీలు, వైద్యులు, న్యూరాలజీస్టుల కోసం స్ట్రోక్ మేనేజ్‌మెంట్‌పై సీఎంఈ నిర్వహించాం. 28వ తేదీన 'స్ట్రోక్ నివారణ' అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజా అవగాహన సదస్సు, పక్షవాతంతో బాధపడుతున్న వారి అవసరాలుపై దృష్టి సారించి పక్షవాతంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం.

బహిరంగ ప్రకటన

నాక్షయింట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC,. గుంటూరు నుండి సూచనల మేరకు నేను ఈ క్రింది విధంగా తెలియ చేస్తున్నాను.పులిపాటి షణ్ముఖ, S/o.నాగేశ్వరరావు మరియు మరో 14 మంది నా క్లయింట్‌ని హౌసింగ్ లోన్ కోసం సంప్రదించారని, వారు కింద షెడ్యూల్ ఆస్తి లోఅవిభక్త వాటాలు SRO గుంటూరులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.12729/2022, 12732/2022, 12730/2022, 12728/2022, 613/2023, 12733/2022, 12734/2022, 12737/2022, 12736/2022 మరియు 12735/2022 ద్వారా కొనుగోలు చేసుకుని 10 ఫ్లాట్ నిర్మాణానికి అనుమతులు పొంది దస్తావేజు నెం.2954/2023 ద్వారా విభజన చేసుకుని వారి వారి ఫ్లాట్లు పై బ్యాంకు నుండి వ్యక్తిగత ఋణం పొందదలచి బ్యాంకును సంప్రదించి విభజన దస్తావేజులో గ్రంధి మాలతి వగైరాలకు చెందిన C-షెడ్యూల్ ప్రకారం ఫ్లాట్ నం.201కి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.12730/2022లో పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సమీపంలో పోయినదని18.10.2023న Old Guntur పోలీసు వారికి ఫిర్యాదు చేయగా విచారణ తర్వాత, పోలీసులు వారు దస్తావేజు దొరకలేదని సర్టిఫికేట్ ఇచ్చారు. విభజన యొక్క C-షెడ్యూల్ ఆస్తి పై ఎవరికైనా హక్కులు వున్నయెడల ఈ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోపు ఈ తనఖాపై వారికి వున్న అభ్యంతరలు, క్లయిములు, హక్కులు, దిగువ సంతకం చేసిన వారికి లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC, గుంటూరుకు తెలియజేయవచ్చుని ఈ నోటీసు ద్వారా తెలియ జేయబడింది. నిర్దిష్ట గడువులోగా ఎటువంటి క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలు రాని యెడల ఆస్తి నిష్పేచి భావించి వారి వారి ఫ్లాట్ల పై వ్యక్తిగత ఋణం మంజూరు చేసెదరు.

షెడ్యూలు:గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, నందమూరి కాలనీ, కాకాని రోడ్, గుంటూరు, వార్డ్ నెం.15, డి.నెం.496/6లో, డోర్ నెం.15-11-33/13కి సమీపంలో 466.66 చ.గ.లు లేదా 390.17 చ.మీ విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు RCC అపార్ట్‌మెంట్ భవనం "హ్యాపీ హోమ్స్", హద్దులు:తూర్పు : భరత్ రెడ్డి మరియు మేడికొండ పద్మావతి ఆస్తి,అ.56 లు, దక్షిణం: షేక్ షఫీవుల్లా మరియు ఇతరుల ఆస్తి అ.75లు, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రహదారి, అ.56లు, ఉత్తరం: యడ్ల సుధా రాణి మరియు చింతా సునీత ఆస్తి అ.75లు. పై హద్దులలో, 466.66 చ.గ.లు లేదా 390.17 చ.మీ విస్తీర్ణంలో RCC అపార్ట్‌మెంట్ భవనం "హ్యాపీ హోమ్స్"

దేశిరాజు వెంకట సాయి నాథ్, అడ్వకేట్
మారుతీ కృపా, 5వ లైను, అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9440181424

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు

విశాలాంధ్ర, తెనాలి : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. వైఎస్సార్ సిపి పరిపాలనలోకి వచ్చిన తర్వా త అన్ని వర్గాల వారికి పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. తెనాలి చంద్రబాబునాయుడు కాలనీ, మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణ యందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో డా.వి.దేవి కావాణి, డా. సిహెచ్ గాయత్రీదేవి, డా. వి.మౌనిక డా. టి.భార్గవి, డా. వి.మహిత పాల్గొన్నారు. జనరల్ ఓపి 92 మంది, గైనకాలజి ఓపి 22 మంది, ఫిజీషియన్ ఓపి 20 మంది, ఆప్తమలజి ఓపి 45 మందిని పరీక్షించి మందు లను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.జశ్వంతరావు, మున్సిపల్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, శిరీష, గోదే సుబ్రహ్మణ్యం, ప్రభాకర్‌రెడ్డి, ఉమాకాంత్, మున్సిపల్ అధికారులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

క్షయవ్యాధిపై అవగాహన కలిగిస్తూ క్షయ వ్యాధిగ్రస్తులకు మారీస్‌పేట పట్టన ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా.వి.దేవికవాణి పౌష్టికాహారం పంపిణీ చేశారు. తెనాలి టిబియూనిట్ సూపర్వైజర్ డా.పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ అనుమానిత క్షయవ్యాధి లక్షణాలు ఉన్న వారి కళ్ళె సేకరించి ప్రభుత్వ వైద్యశాల నందు పరీక్ష నిర్వహిస్తున్నామని క్యాంపుకు వచ్చిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ, స్టేట్‌బ్యాంక్ వారి ఆర్థిక సహాయంతో పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జంగం శ్యామ్, యుయల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, లక్ష్మీనారాయణ, నాదెళ్ళ లక్ష్మి, దాసరి విజయకుమారి, టిబి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సమాయత్తం కండి

విశాలాంధ్ర-తాడికొండ : నాయకులు, కార్యకర్తలు ఎన్నికల కోసం సమా యత్తం కావాలని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ కోరారు. గుంటూరు నగరంలోని నియోజకవర్గ పార్టీ కార్యాల యంలో శనివారం మండల అధ్యక్షులు జేసీఎస్ కన్వీనర్లు కోఆర్డినేటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే ప్రజల్లోకి నాయకులు వెళ్లాలని కోరారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందని కొనియా డారు. 95 శాతం నవరత్నాలను అమలు చేశారన్నారు. నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నాలు అభివృద్ధి పనులను గురించి వివరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మోసపు మాటలు చెప్పే నాయకులు మీ ముందుకు వస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.వెంకటేశ్వర రెడ్డి, కొప్పుల శేషగిరిరావు, ఆళ్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తి అధిక దిగుబడులకు అకీరా బిజి-11

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రత్తి సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించడానికి ప్రముఖ తులసీ సీడ్స్ వారి అకీరా బిజి-11 విత్తనాలు లాభ దాయకంగా ఉన్నాయని కంపెనీ డిప్యూటీ ఆర్.యం.వీరెళ్ళ చంద్రశేఖర్ అన్నారు. అకీరా బిజి-11 ప్రత్తి విత్తనాలకు సంబంధించి మండలంలోని యర్రగుంట్లపాడు గ్రామంలో తులసీ సీడ్స్ వారి ఆధ్వర్యంలో ప్రత్తి క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కంపెనీ ఆర్.యం. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అకీరా విత్తనం ద్వారా దోమ పోటును, కాయ తొలుచు పురుగులను సమర్థవంతంగా తట్టుకొని బెట్ట వాతావరణంలో కూడ సుమారు 20 క్వింటాళ్ళు పంటకు అధిక దిగుబడులను ఇస్తుందని తెలియజ శారు. తులసీ కంపెనీ నిత్యం రైతుల క్షేమం కోసం సేవలు అందిస్తుందన్నారు. అకీరా విత్తనం ఉపయోగించిన అన్ని ప్రాంతాల్లో రైతులందరు మంచి దిగుబడులు సాధించారని గుర్తు చేశారు. ఫిరంగిపురం, సత్తెనపల్లి, మండలాలకు చెందిన రైతు లు సుమారు 500మందికి ప్రదర్శన క్షేత్రంలో పాల్గొని సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. డిస్ట్రి బ్యూటర్లు శాఖమూరి శ్రీనివా సరావు, గజేంద్ర వెంకటేశ్వ రావు, డీలర్లు, తులసీ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PIDAKALA RUTH USHA RANI JOHN BABU** (Old Name), W/o. CHIKATI JOHN BABU, R/o. Flat No.303, Kommineni Estates, Near Gandhi Statue, Koritipadu, Guntur - 522007, Guntur District, Andhra Pradesh, have changed my name to **PIDAKALA RUTH USHA RANI.** Hereafter my name is known as **PIDAKALA RUTH USHA RANI.**

यूनियन बैंक / Union Bank of India

కొత్తపేట బ్రాంచి,
హెచ్.నెం.12-12-83, ఓల్డ్‌క్లబ్ రోడ్, కొత్తపేట,
గుంటూరు-522001. ఫోన్ : 0863-2263445
E-Mail: ubin0564087@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తిపై)

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(2)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత(లు) : 1) మెస్సర్స్ ఫ్రెష్ మార్ట్,** డోర్ నెం.3/29ఎ, మెయిన్ రోడ్డు, దర్గా సెంటర్, వేజండ్ల గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా-522212, **2) ఫ్రెష్ మార్ట్ యజమాని : శ్రీమతి షేక్ నసీమా, భర్త: సుభాని,** ఫ్రెష్ మార్ట్, డోర్ నెం.3/29ఎ, దర్గా సెంటర్, వేజండ్ల గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా-522212, **3) హామీదారు : శ్రీ షేక్ సుభాని, తండ్రి: జాని భాషా, డోర్ నెం.4-67, మసీదు వీధి, వేజండ్ల గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, పిన్-522212** వారు బకాయి సొమ్ము **రూ.24,67,189/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై ఏడు వేల నూట ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.16-08-2023న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 9 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.28-10-2023న** స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **రూ.24,67,189/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై ఏడు వేల నూట ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రము)(నోటీసు తరువాత చెల్లించిన అమౌంట్ తగ్గించబడును) **మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్ఆర్ఓ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, టౌన్ సర్వే జరగబేదు, డోర్ నెం.19-16-40 దగ్గర, గుంటూరు గ్రామ డి.నెం.978/1, నందలి మొత్తం ఎ.4.66 విస్తీర్ణములోని 1555 చ॥గ॥లు అందులోని 370 చ॥గ॥లలోని ప్లాట్ నెం.24, 25 లకు సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 30 అ॥ల వెడల్పు గల రోడ్డు-60 అ॥లు, **దక్షిణం :** ప్లాట్ నెం.23 -55.6 అ॥లు, **పడమర :** ఎస్.వెంకట సురేంద్రబాబు యొక్క ప్లాట్ నెం.12 మరియు ప్లాట్ నెం.11 -60 అ॥లు, **ఉత్తరం :** కంచెర్ల ముఖర్జీకి చెందిన ప్లాట్ నెం.26 -55.6 అ॥లు.

స్థలం: గుంటూరు
తేది: 28-10-2023

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

చర్చిల నిర్మాణానికి రూ.11 లక్షలు అందజేత

విశాలాంధ్ర-మాచర్ల : ఎస్సీల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పలు చర్చిల నిర్మాణానికి గ్రాంట్ నగదును అందజేశారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ఎస్సీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఎస్సీ యువతకు పలు నామినేటెడ్ పదవులను కేటాయించడంతో పాటు, ఎస్సీల వార్డులలో చర్చిల నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే పట్టణంలోని 8, 16వ వార్డులలో నూతనంగా చర్చల నిర్మాణానికి మంజూరైన నగదు సుమారు రూ.13 లక్షలను పాస్టర్లు దానియేలు, మేడి యాకోబుకు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, కౌన్సిలర్లు మందా సంతోష్, విజయ మేరీ, కలివెల కిషోర్, అలీ జీవన్, కమిషనర్ రమణ బాబు, పాస్టర్లు వేల్పుల యేసుదాసు, పొన్నాల ప్రవీణ్, ఇజ్రాయిల్, దయానంద్, పేతురు, ఏసుదాసు, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన



విశాలాంధ్ర-వినుకొండ: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని రోటరీ క్లబ్ ఆఫ్ వినుకొండ ప్రెసిడెంట్ చిరుమామిళ్ల కోటేశ్వరరావు అన్నారు. ఆలా శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన సభలో పలువురు వక్తలు రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సేవలను కొనియాడారు. స్థానిక గోగినేని కల్యాణ మండపంలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వినుకొండ మున్సిపల్ కమిషనర్ వెంకయ్య, సీనియర్ వైద్యులు గోగినేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారని, అవసరమైన వారికి మందులు అందజేశారని చిరుమామిళ్ల కోటేశ్వరరావు తెలిపారు. అవరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితం చికిత్స అందిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ గుత్తా గురునాథం, ట్రెజరర్ షేక్ రసూల్, అసిస్టెంట్ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు, ఎమ్మెస్ బాజీ, సాధినేని శ్రీనివాసరావు, ముత్తినేని గిరిబాబు, శ్రీకాంత్ రెడ్డి, మిత్రుల సహాయ సహకారాలతో క్యాంపు నిర్వహించారు.

ప్రతిభ కల క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-ఈపూరు : విద్యార్థులు చదువు మీదనే కాకుండా రాష్ట్ర, ప్రపంచ స్థాయి పోటీలకు హాజరై ఇంకా మంచి అవార్డులు తీసుకురావాలని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకట్రావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో బీపీఈడీ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న వై.రవీంద్రారెడ్డి శుక్రవారం చీరాలలోని వైపె గవర్నమెంట్ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరిచి నవంబర్ రెండవ తేదీన రాజస్థాన్‌లోని ఎస్‌జేపీజేటీ యూనివర్సిటీలో జరిగే 87+ కేటగిరి ఆలిండియా టైక్వాండో అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో తమ కళాశాల విద్యార్థి పాల్గొననున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకట్రావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఎదుగుదల ఉంటుందని, ప్రతిభ గలిగిన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడలు మానసిక ఆనందానికి శారీరక దృఢత్వానికి దోహదపడతాయన్నారు. ఆల్ ఇండియా పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని కోరారు. అనంతరం తమ కళాశాల విద్యార్థి వై.రవీంద్రారెడ్డిని కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ మేదరమెట్ల రామ శేషగిరిరావు, కళాశాల అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.సురేష్, ఎం.దాసు తదితరులు అభినందించారు.

ఎడ్లపల్లి శివాజీకి నివాళి

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని నెమలికల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎడ్లపల్లి శివాజీ అనారోగ్యం కారణంగా మరణించగా వారి భౌతికకాయానికి శనివారం పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అమరావతి మండలంలోని అత్తలూరు గ్రామంలో బెల్లంకొండ చిన్నారావు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన సంద్ర తండా వాసులు

విశాలాంధ్ర-అచ్చంపేట : మండల పరిధిలోని తాడువాయి సంద్రతండాకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరారు. క్రోసూరులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో సంద్ర తండాకు చెందిన 12 కుటుంబాలు వైసీపీలో చేరాయి. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వైసీపీలో చేరిన వారిలో భూక్యా నరసింహా నాయక్, కోటేశ్వరరావు నాయక్, బాణావత్ శ్రీను నాయక్, బాణావాత్ నరసింహా నాయక్, కొండా నాయక్, నరసింహ నాయక్, తులసి నాయక్, బాలయ్య నాయక్, జామ్లా నాయక్, కృష్ణా నాయక్, మురళీ నాయక్ తదితరులున్నారు.

రక్తహీనత లేకుండా చూసుకోండి

విశాలాంధ్ర-దుర్గి: కిశోర బాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు రక్త హీనత లేకుండా చూసుకోవాలని తహశీల్దార్ జి.రమేష్ కుమార్, ఎంపీడీఓ కె.సమతావాణి చెప్పారు. మండల పరిధిలోని ఓబులేశునిపల్లె గ్రామంలో బంగారు తల్లి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు పాఠశాలకు వెళ్ళి విద్యార్థులు బంగారు తల్లి ప్రోగ్రస్ రిపోర్ట్ పరిశీలించి రక్త హీనత తక్కువగా ఉన్న విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్ళి బంగారు తల్లి కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తహశీల్దార్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ పథకంలో 10-19 ఏళ్ల బాలికలకు ప్రతి 3 నెలల కోసారి రక్త పరీక్షల నమూనాలు సేకరించి వారిలో రక్త హీనత ఉన్నట్లయితే చేపట్టాల్సిన నివారణ చర్యల గురించి తెలియజేశారు. ఎంపీడీఓ సమతావాణి మాట్లాడుతూ బాలిక విద్య ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమణ అన్నారు. రక్త హీనత కలిగిన బాలికలు ఐరన్ సమృద్ధిగా ఉండే బెల్లంతో చేసిన పదార్థాలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటివి తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఇన్చార్జీ సెక్రటరీ శివకుమార్, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

చంద్రబాబు జైల్లో కాదు.. ప్రజలు గుండెల్లో ఉన్నారు

విశాలాంధ్ర-అచ్చంపేట : మండల పరిధిలోని వేల్పూర్ గ్రామంలో 'బాబుతో నేను' కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేసి చంద్రబాబును జైల్లో పెట్టి సీఎం జగన్ విషపు నవ్వు నవ్వుతున్నాడని ఆయన అన్నారు. చంద్రబాబు జైల్లో ఉన్నా కూడా నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో ఉన్నాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: గడపగడ పకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసు కొని వెంటనే పరిష్కరించడమే ప్రభు త్వ ధ్యేయమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. శనివారం 26వ వార్డులో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటిం చారు. ప్రతి ఇంటి దగ్గర మహిళలను కలిసి తాగునీరు సరఫరాపై వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. అయితే పలు ప్రాంతాలలో విద్యుత్ సమస్య, డ్రైనేజీ సమస్య ఉందంటూ మహిళలు ఎమ్మె ల్యేకు వివరించారు. విద్యుత్ సర్వీస్ వైర్లు మనుషుల చేతికి అందేలా ఉండి భయం కల్పిస్తున్నాయని వివరించారు. దీంతో విద్యుత్ శాఖ అధికారులను ఆ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే వార్డులో పలు అభివృద్ధి పనులు చేయాలని కౌన్సిల్ తీర్మానం జరిగి ఉండగా సదరు కాంట్రాక్టర్ పనులు పూర్తిస్థాయిలో చేయకుండా కొన్ని మాత్రమే చేసి ఆపివేశారని కౌన్సిలర్ గంట కాలేషా ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అలాగే ఎప్పుడో వేసిన ఐరన్ విద్యుత్ పోల్స్ పలు ప్రాంతాలలో తుప్పు పట్టి శిథిలావస్థకు చేరాయని వాటి స్థానంలో సిమెంట్ పోల్స్ వేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల సమయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని అన్నారు. రైతాంగం నుండి కడుపేద వరకు ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నారని అన్నారు. పట్టణ అభివృద్ధి తన ధ్యేయమని సొంత ప్రాంతంగా ఉన్న వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉంచేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని బొల్లా అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, జడ్పీటీసీ స్వెనొం, కౌన్సిలర్ గంటా కాలేషా, పిఎస్ ఖాన్, దండు చెన్నయ్య, ఎంఎస్కే భాష, వైస్ చైర్మన్ గాబ్రియల్, వైసిపి నాయకులు. కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

నిందితులను త్వరలోనే శిక్షిస్తాం: ఎమ్మెల్సీ జంగా

విశాలాంధ్ర-గురజాల : టీడీపీ నాయకుల చేతిలో దారుణ హత్యకు గురైన వైసీపీ కార్యకర్త కూనిరెడ్డి కృష్ణారెడ్డి కేసులో నిందితులను త్వరలోనే శిక్షిస్తామని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. నగర పంచాయతీ జంగ మహేశ్వరపురంలో దారుణ హత్యకు గురైన వైసీపీ కార్యకర్త కూనిరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబాన్ని శనివారం నర్సరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, గుంటూరు కృష్ణ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ కొంతమంది వ్యక్తుల స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం సామాన్యులను బలి తీసుకోవడం దారుణం అన్నారు. గత నాలుగున్నరేళ్లుగా వైసీపీ గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టిందే కానీ ఎక్కడ కూడా విధ్వంసం ప్రోత్సహించలేదని జంగా అన్నారు. హత్యలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న ప్రతిఒక్కరిని శిక్షించే విధంగా ప్రభుత్వం తరపునుంచి చర్యలు తీసుకుంటామని కార్యకర్తలందరూ సంయమనం పాటించాలని కోరారు. నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న యువకుడు కృష్ణారెడ్డిని దారుణంగా హత్య చేయడం ప్రతిఒక్కరూ ఖండించాల్సిన విషయమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రోద్బలంతోనే టీడీపీ నేతలు కృష్ణారెడ్డిని హత్య చేశారని అన్నారు. ప్రశాంతమైన వాతావరణం ఉన్న ఇటువంటి గ్రామాల్లో ఇలాంటి దారుణమైన ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఎన్ని కేసులు ఉంటే పార్టీలో అంత పెద్ద పదవి ఇస్తామనే నారా లోకేష్ రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఇప్పటికైనా మానుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యెనుముల మురళీధర్ రెడ్డి, పాలు వీరారెడ్డి, షేక్ బడేజాని, మన్నెం ప్రసాదరావు, గాంధీ, పాలు వెంకట్ రెడ్డి, నాగుల్ మెస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి : కొమ్మాలపాటి

విశాలాంధ్ర-పెదకూరపాడు: గ్రామీణ ప్రాంతాలలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, బూత్ కమిటీ లెవెల్ కమిటీ మెంబర్లు సైనికుల్లా పనిచేయాలని పెదకూరపాడు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులో సాయి శ్రీనివాస కళ్యాణ మండపంలో నియోజవర్గ విస్తృత సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశానికి అత్తిమల రమేష్ అధ్యక్ష వహించగా శ్రీధర్ మాట్లాడుతూ ఈనాటి వైసీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద అక్రమ కేసులు బనాయించి వైయస్ జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించే బాధ్యత ఉందని ప్రతి ఒక్కరిపై ఉందని ఉన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 29వ తేదీన పెదకూరపాడు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో నిజం గెలవాలి కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. టీడీపీ కార్యనిర్వాహన కార్యదర్శి వెన్న సాంబశివారెడ్డి, షేక్ నూర్జహాన్, వేగుంట రాణి, నల్ల మేకల వెంకటేశ్వరరావు, మద్దిరాల గంగాధర్, షేక్ జానీ, పాటిబండ్ల బాలయ్య, భవిరిశెట్టి వెంకటేశ్వరరావు , మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి అబ్బూరి రాజీనామా

విశాలాంధ్ర-శావల్యాపురం: వైసీపీ సభ్యత్వానికి, మండల కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మండలంలోని పొట్లూరు గ్రామానికి చెందిన అబ్బూరి రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు భీమని అంకారావుకు వాట్సప్ ద్వారా రాజీనామాను పంపారు. ఆ లేఖలో అనారోగ్య కారణాలు, ఆర్థిక ఇబ్బందులతో వైసీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆమోదించాలని కోరారు. రామారావు రాసిన లేఖలో రాజశేఖర్ రెడ్డి మరణాంతరం జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించినప్పుడే పార్టీలో చేరానని, అప్పటినుండి పార్టీలో క్రియాశీలకంగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టానని, ఇప్పటి వరకు పొట్లూరు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా, మండల వైసీపీ యూత్ అధ్యక్షుడుగా పనిచేశానని, ప్రస్తుతం మండల కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నానని, ఇప్పటివరకు పార్టీకి గాని, నాయకులకు గాని భంగం కలిగించే ఎటువంటి కార్యక్రమాలు చేయలేదని ఆలేఖలో పేర్కొన్నారు. ఇప్పటివరకు నాకు సహకరించిన పొట్లూరు వైసీపీ నాయకులకు, మండల పార్టీ నాయకులకు, వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కారంపూడి: సత్య సాయి ట్రస్ట్ వారు నిర్వహించిన మండల స్థాయి వ్యాస రచన పోటీలలో సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆచార్య దేవో భవ అనే అంశం పై మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో మొదటి మూడు స్థానాల్లో విజయం సాధించారన్నారు. పి మహేశ్వరి ప్రథమ స్థానం 9వ తరగతి, జి హరీష్ ద్వితియ స్థానం 10వ తరగతి, పి పుష్ప చైతన్య తృతీయ స్థానం 9వ తరగతి, కళాశాల స్థాయిలో నేచర్ ఇస్ బెస్ట్ టీచర్ అనే అంశంపై మండల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో విద్యార్థులు విజయ సాధించారన్నారు. షేక్ యస్మిన్ ప్రథమ, జె కల్పన ద్వితీయ, షాహిన్ తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచారన్నారు. విజేతలైన విద్యార్థులను ఫాదర్ అంథోని బాల, ప్రిన్సిపాల్ జ్యోతి అభినందించారు.

నేటి నుంచి ఉపాధి గ్రామసభలు

విశాలాంధ్ర-రెంటచింతల: సామాజిక తనిఖీ బృందాల ఆధ్వర్యంలో శనివారం నుండి మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి పథకం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ చౌడేశ్వరీ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. నవంబరు 4 వరకు జరిగే సభలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభ్యంతరాలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఓటర్ల ముసాయిదా జాబితాపై డిశంబర్ 9లోపు అభ్యంతరాలను తీసుకొని పరిష్కరించాలని బిఎల్‌ఓలను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ఇంచార్జి) సిహెచ్.శ్రీనివాస్ ఆదేశించారు. శనివారం ఆయన చాంబర్‌లో ఎన్నికల విధుల నిర్వహణపై సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో మేనేజర్ శివన్నారాయణ, సూపరిండెంట్లు సాంబశివరావు, ప్రసాద్, పద్మ పాల్గొన్నారు.

పేదల అభయ హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

విశాలాంధ్ర-పెదకూరపాడు: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట అభయహస్తమని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని పార్టీ కార్యాలయంలో 12 మంది లబ్దిదారులకు రూ.12.40 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. ఆరోగ్య అవసరాలకు పెద్దమొత్తంలో ఖర్చు పెట్టలేని పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం పొందవచ్చని తెలిపారు. చెక్కులు అందుకున్న వారిలో చెందిన తాడేపల్లి సామ్రాజ్యం, ఏకుల భాగ్యమ్మ, ఏరువ రాజమ్మ, రుద్ర కాంతమ్మ, నూతలపాటి అరుణ, నెట్టెం రంగమ్మ , కొడవటి రాణి, చందా నాగేంద్రం, మర్రి సత్యనారాయణరెడ్డి, బొంతా త్రివేణి, మాగులూరి అర్జున్ ఉన్నారు. క్రోసూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఈద సాంబిరెడ్డి, యంపిపి బి మిరయ్య, రాజశేఖర్, యహన్ మస్తాన్, షరీఫ్, కంకణల శివజి, బి రాజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుచేయాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు సక్రమంగా అమలుజేయాలని ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎండీఓ కె.మ్యాథ్యూబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. గ్రామ వలంటీర్లు అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయంగా ఉండాలని అన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ పనులు లేక ఇబ్బందులు పడుతున్న కూలీలకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని అన్నారు. ఎండీఓ కె.మ్యాథ్యూబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమమును సక్రమంగా అమలుజేయాలని అన్నారు. అందరూ ఆరోగ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఈ పథకం కింద గ్రామాలలో సురక్ష వైద్యశిబిరములు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.అంకారావు, ఆర్ఐ కె.సుబ్బారావు, పంచాయతీ రాజ్ ఏఈ జగన్‌మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ బొల్లాపల్లి అధ్యక్షప్రధానకార్యదర్శుల ఎన్నిక

విశాలాంధ్ర-వినుకొండ: ఎస్.టి.యు బొల్లాపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎస్. ప్రసన్న కుమార్, ఏ.కె.వి ప్రకాష్, మహిళా కార్యదర్శిగా పి సుభాషిణిలు ఎన్నికయ్యారు. వినుకొండ ఎస్.టి.యు భవన్ (సిపిఐ కార్యాలయం) నందు బొల్లాపల్లి మండల ఎస్.టి.యు కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్.టి.యు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి యు చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, సరెండర్ లీవు ఎన్కాష్మెంట్ నగుదును వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం బొల్లాపల్లి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్వి రామిరెడ్డి, యు చంద్రజిత్ యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ రాజేశ్వరరావులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు ఎస్ ప్రసన్నకుమార్, ప్రధాన కార్యదర్శి ఏ కె వి ప్రకాష్, ఆర్థిక కార్యదర్శి ఎన్ చంద్రశేఖర్, మహిళా కార్యదర్శి పి సుభాషిణి మరియు జిల్లా కౌన్సిలర్స్ గా సిహెచ్ రాజేశ్వరరావు, యు చంద్రజిత్ యాదవ్, కే ప్రకాశరావు, టీవీ నర్సయ్య, టి మహేష్ బాబు, ఎం వసంత కుమార్, పి జాకబ్, మరియు గౌరవ అధ్యక్షులుగా ఆర్ శ్రీను నాయక్, అసోసియేట్ అధ్యక్షులుగా జి శ్రీనివాసరావు, ఎస్ కే సుభాని, ఎన్ ఎస్ వి ప్రసాద్, కార్యదర్శులుగా మహమ్మద్ రఫీ, రాజశేఖర్, ఎం నాగేశ్వరరావు, కే బాల నాయక్, మైనారిటీ కన్వీనర్ గా ఎస్కే మజీద్, సిపిఎస్ కన్వీనర్ జీవి ప్రవీణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

సాగర్ కాల్వకు నీటిని విడుదల చేయాలంటూ వినూత్న నిరసన

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రాష్ట్రంలో పంటలకు సాగు నీరు లేక ఎండిపోతున్నాయని, నీటిపారుదల మంత్రి అంబటి రాంబాబు కాస్త నీటిపారుదల గురించి ఆలోచించాలని తెలుగుదేశం పార్టీ రైతు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నీరు లేని సాగర్ కాల్వలో మోకాళ్ళపై నిలబడి నీటిని విడుదల చేయండి మహాప్రభో అంటూ వేడుకొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు రాజ్యంమేలుతుంటే, రైతులు నీటి కోసం ఎదురు చూస్తుంటే మంత్రి దుబాయ్ వెళ్లి ఎంజాయ్ చేయటం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాలువలు పిచ్చి మొక్కలతో నిండిపోయి అక్టోబర్ నెలలో చుక్క నీరు లేకుండా ఉన్నాయన్నారు. పొలాలు మొత్తం ఎండిపోతున్నాయి. మీ అనాలోచిత చర్యల వల్ల రాష్ట్రం బీడు వాడుతుందని అన్నారు. గతంలో చంద్రబాబు ముందు చూపుతో హరిచంద్రపురం నుంచి నకిరేకల్ వరకు చేసిన ఎత్తిపోతల పథకం మీ అనాలోచితమైన చర్యతో ఆపడం వల్ల ఈ రోజున దాదాపుగా కుడికాలువ కింద 11 లక్షల ఎకరాలు బీడు వారుతున్నాయన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను విమర్శించడం ఆపి రైతుల కష్టాలను చూసి సాగర్ కుడికాలువకు నీరు ఇచ్చే పనిలో ఉండాలని అంబటిని కోరారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ని ఎడారిగా మార్చిన ఘనత, అప్పుల ఊబిలో దించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కంబాల వెంకటేశ్వర రావు, పట్టణ కమిటీ కార్యదర్శి నూర్ బాషా జానీబాబు, ఉపాధ్యక్షులు శిఖా కొండలరావు, ఆదం సాహెబ్, మండల రైతు విభాగం అధ్యక్షుడు బందారుపల్లి నరసింహారావు, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు పీలా సాంబశివరావు, ఉపాధ్యక్షుడు ఆళ్ల సీతారామయ్య, ఆరేపల్లి పెదబాబు, కలుమూరి సుబ్బారావు, పరిమి నాగేశ్వరరావు, కబ్బయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు హత్యకు జగన్ కుట్ర: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హత్యకు సీఎం జగన్ మోహన్ రెడ్డి కుట్ర పన్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జైల్లో చంద్రబాబు నాయుడుకు ఆరోగ్యం బాగాలేకున్నా ఆసుపత్రికి అనుమతి ఇవ్వకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. స్లోపాయిజన్ ఇచ్చి చంద్రబాబు నాయుడుని హత్య చేయాలనే కుట్ర జరుగుతుందని అందుకే వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ చంద్రబాబు చస్తాడని బహిరంగంగా ప్రకటించడమే అందుకు నిదర్శనమని అన్నారు. కోర్టులను కూడా తప్పు దోవ పట్టిస్తున్నారని వెంటనే కోర్టులు జోక్యం చేసుకోవాలని కోరారు. చంద్రబాబు నాయుడు వ్యక్తిగత వైద్యులతో మందులు వాడాలని డిమాండ్ చేశారు. వైసీపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలపై కోర్టులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చంద్రబాబు నాయుడు ప్రాణానికి ఏదైనా ముప్పు వాటిలితే అందుకు పూర్తి బాధ్యత జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో వైసిపి అరాచకాలను దుర్మార్గాలను అవినీతి అక్రమాలను నిలదీసి ప్రశ్నిస్తే హత్యాయత్నాలకు ప్రయత్నించడం దుర్మార్గం అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు పెమ్మసాని నాగేశ్వరరావు, వంకాయలపాటి పేరయ్య, మీసాల మురళి కృష్ణ యాదవ్, రోడ్డా వీరాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది గైర్హాజరు

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని అన్ని గ్రామ సచివాలయ సిబ్బంది శనివారం అధికశాతం విధులకు గైర్హాజరు అయ్యారు. సచివాలయలలో ఉన్న అరకొర సిబ్బందితో గ్రామాలలో పౌరసేవలు నిలిచిపోయాయి. మండలంలో ఉన్న 12 సచివాలయాలలో 144 మంది సిబ్బంది ఉండవలసి ఉండగా వివిధ కారణాలతో 59 మంది పూర్తిగా విధులకు రావడం లేదు. మిగిలిన 85 మంది లో 41 మంది విధులకు దుమ్మా కొట్టగా, 44 మంది మాత్రమే విధులకు హాజరు వేశారు. కారంపూడి-1 సచివాలయంలో 7 మందికి గాను ఇద్దరు మాత్రమే బయోమెట్రిక్ హాజరు వేశారు. కారంపూడి సచివాలయం-2 నందు 4 గురికి గాను ఇద్దరు మాత్రమే హాజరు వేశారు. ఒప్పిచర్ల -1 నందు 10 మందిలో 6గురు, ఒప్పిచర్ల-2 నందు 4గురిలో ఇద్దరు, మిరియాల నందు 6 గురిలో 4గురు, నరమాలపాడు 9 మందిలో 5 గురు, పేటసన్నెగండ్ల నందు 7గురిలో ముగ్గురు, చింతపల్లి నందు 6 గురిలో ముగ్గురు, చినగార్లపాడు నందు 9 మందిలో 3 గురు, చినకొదమగుండ్ల 10 మందిలో 6గురు, పెదకొదమగుండ్ల నందు నలుగురిలో ఒక్కరు, గాదెవారిపల్లె నందు 7గురిలో ఒక్కరు వీరంతా ఉదయం 11 గంటల వరకు బయోమెట్రిక్ హాజరు వేయలేదని అధికారులు తెలిపారు. విఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్, హార్టికల్చర్, సర్వేయర్లకు ఎక్కడి నుండైనా హాజరు వేసుకునే వీలును ప్రభుత్వం కల్పించిదని, కాని వీరంతా బయోమెట్రిక్ వేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పౌరసేవలు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నామని సిబ్బందిపై పర్యవేక్షణ చేయవలసిన అధికారులు మిన్నకుండిపోవడంతో సచివాలయాల లక్ష్యం ప్రజలకు చేరడం లేదని. ప్రభుత్వ లక్ష్యం నీరుకారిపోతుందని ప్రజలు వాపోతున్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని బోయ కాలనీలోని వాల్మీకి విగ్రహానికి బీసీ సంఘ నాయకులు పిక్కిలి రత్తయ్య ఆధ్వర్యంలో పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ పక్షి దుఖం చూసి జాలువారిన శ్లోకంతో బోయవాడైన మహాకవి వాల్మీకిగా రూపు దాల్చి అద్భుతమైన రామాయణ మహాకావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. వాల్మీకి సంస్కృత బాషకు ఆదికవిగా పేరుగాంచి అందరి మన్ననలు పొందరన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు పిక్కిలి శివ, కంటూ వెంకట రామయ్య, చింకా అంకమ్మరావు, మల్ల వెంకటేశ్వర్లు, ప్రత్తిపాటి హరికృష్ణ, పిక్కిలి రాజేష్, షేక్ చిన్న షరీఫ్, విప్పర్ల కొండలు, పిక్కలి రత్తయ్య, దుగ్గినేని జగన్నాదం, పిల్లికతుపుల నాగేశ్వరరావు, గొట్టం వెంకటేష్, గుంటూరు గోవిందు, పిక్కలి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి వేడుకల్లో మంత్రి అంబటి

సత్తెనపల్లి పట్టణంలోని 12వ వార్డులో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ ఎద్దులదొడ్డి కోటేశ్వరమ్మ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అంబటి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ తులసి సాంబశివరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పెండెం బాబురావు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కోడిరెక్క దేవదాస్, రాజుపాలెం మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, వల్లెం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

'వైద్యుల దివాళి సాంస్కృతిక వేడుకలు' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ)ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ హాలులో వైద్యుల దివాళి సాంస్కృతిక వేడుకలు జరగనున్నాయని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఐఎంఎ కార్యదర్శి డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వైద్యుల దివాళి సాంస్కృతిక వేడుకలకు సంబందించిన పోస్టర్‌ను జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి మాట్లాడుతూ నవంబర్ 10వ తేదీన జరిగే వైద్యుల దివాళి సాంస్కృతిక వేడుకలకు ముఖ్య అతిథిగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీటీకె రెడ్డి, ఐఎంఎ సభ్యులు హాజరుకానున్నట్లు చెప్పారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Cr.I.P No: 13 /2021

మోటపర్తి వెంకట కాశీ విశ్వనాథం - పిటీషనరు

Vs

ఛందోలు సూర్య ప్రకాశ రావు వగైరా - రెస్పాండెంట్లు

R-4 : చందోలు కృష్ణ మోహన్ S/o సూర్య ప్రకాశ రావు సాకిన్ పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా .

పై నెంబరులో 1వ రెస్పాండెంట్ ను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పిటిషనరు దాఖలు చేయగా R-4 నోటీసు నిమిత్తం ది. 3-11-2023 కి వాయిదా వేసినారు. సదరు తేదీన R-4 పై వారి కోర్టులో స్వయంగా లేదా తన అడ్వొకేట్ ద్వారా హాజరై తన అక్షేపణలను తెలుపు కొనవలెను. లేని ఎడల అతని పరోక్షమందు కేసు తీర్మానించబడును.

వాయిదా: 3-11-2023.

By order of court

యతిరాజు వెంకటేశ్వర్లు,
అడ్వకేట్, గురజాల -522415.
సెల్ నెం. 7981373694

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన M/s.Cholamandalam Investment & Finance Co. Ltd.,(HE), Guntur వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, మాక్లయింటు వద్దకు ప్రస్తుతం పల్నాడు జిల్లా, దాచేపల్లి(మం& గ్రామం), డోర్. నెం.4-57 కాపురస్తుడు ముంజంపల్లి వెంకటేశ్వర్లు గారి కుమారుడు వెంకటాచారి గారు, ది.26-05-2022న దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయ ద.నెం.2704/2022 యస్.ఆర్.ఓ.గురజాల ద్వారా వెలుగూరి బాల కిరణ్‌కుమార్ గారివద్ద నుండి విక్రయం పొందియున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.4943/2010 యస్.ఆర్.ఓ. గురజాల గల దస్తావేజు పోయినదని, దొరకలేదని, దొరికినవారు తెచ్చి ఇవ్వగలరు. అట్టి ఆస్తిపై ఋణంకొరకు మాక్లయింటును సంప్రదించియున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై గానీ, పోయిన దస్తావేజుపై గానీ, మంజూరుచేయు ఋణముపైగానీ ఎవరి కైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7 రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెను. గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్కేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు మాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు: పల్నాడు డి॥, నరసరావుపేట రి.డి॥, గురజాల సబ్.డి॥, దాచేపల్లి నగర పంచాయితీ & మండలం, 8వ బ్లాకు, అసెస్మెంట్ నెం.2209, 3083, డోర్.నెం.8-153 & 16-53 ప్రస్తుతం నగర పంచాయితీ వారి రివిజన్ దాఖలా రెవిన్యూ వార్డ్ నెం.1, కొత్త డోర్.నెం.1-8-163, అసెస్మెంట్ నెం.11830 04895 లో చ.గ.69లు స్థలము అందలి ఆర్.సి.సి. బిల్డింగ్‌కు హద్దులు. **తూర్పు:** పంచాయితీ బజారు, అ.27లు, **దక్షిణం:** గుండా జానకి రామయ్య గారి ఇల్లు అ.23లు, **పడమర:** స్వామి మోహన్‌రావు గారి ఇల్లు, అ.27లు, **ఉత్తరం:** కొలిపర్తి తిరుపతయ్య గారి ఇల్లు, అ.23లు.

M/s. Kotamraju Law Associates
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell :9490343123
Guntur. Date: 28-10-2023

రాష్ట్రంలో నయవంచక ప్రభుత్వం

విశాలాంధ్ర-అద్దంకి: రాష్ట్రంలో నయవంచక ప్రభుత్వం కొనసాగుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కొరిశపాడు గ్రామం నుంచి కుర్రవానిపాలెం, పి.గుడిపాడు గ్రామం వరకు 10 కిలోమీటర్లు సైకిల్ ర్యాలీ సాగింది. ముందుగా అంబేద్కర్,బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలులో పెట్టారన్నారు. కడిగిన ముత్యంలా ఆయన విడుదలవుతారన్నారు. అరాచక,విధ్వంసక పాలన చేస్తున్న ఈప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ప్రజలంతా మంచి పరిపాలన అందించే టీడీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

భారీ వర్షం... రైతు హర్షం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యద్దనపూడి, గన్నవరం, యనమదల, అనంతవరం, చిలుకూరివారిపాలెం, పోలూరు తదితర గ్రామాల్లో పడిన వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత కొంతకాలంగా వర్షం లేకపోవడంతో పంటలు బెట్టకు రావటంతో వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఉపశమనం కలిగింది. ఇప్పటికే సాగు చేసిన జూటు, పత్తి, పొగాకు,పంటలు వర్షం లేకపోవడంతో ఎండు ముఖం పట్టినవి.ఈ వర్షం వల్ల అన్ని పంటలకు జీవం పోసినట్లయింది.రబీలో సాగు చేసే శనగ పంటకు రైతులు ఇప్పటికే దుక్కులను సిద్ధం చేశారు. ఈ వర్షం వల్ల రైతులు శనగ విత్తనాల సాగుకు అనుకూలంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు.

వెంకటేష్ కోలుకోవాలని పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ త్వరగా కోలుకోవాలని మండలంలోని ఈపురుపాలెం గ్రామంలో ఉన్న శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బూదాటి శ్రీనివాసులు, గండి రాధాకృష్ణ రావు, మాచర్ల ఆంజనేయులు, గట్టు రామమోహన్ రావు, దామర్ల కృష్ణ, నిడుమోలు వీరయ్య ,పచ్చరు ఆదిశేషు, బూదాటి తాండవ కృష్ణ, అవ్వారు సుబ్బారావు, కర్నాటి ప్రసాద్ పాల్గొన్నారు.

బెట్ట నుంచి పంట రక్షణకు జాగ్రతలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : బెట్ట పరిస్థితి నుంచి పంటను రక్షించడానికి జాగ్రతలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు.శనివారం మండల పరిధిలోని తూర్పుపాలెం,బలుసులపాలెం పంటపొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంటకు సరిగా నీరు అందటం లేదని ఈ సందర్భంగా రక్షించుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంట పిలకదశ నుండి పొట్టదశలో ఉన్నదన్నారు. నేలలో తేమ లేనిచో పొట్ట దశలో వేయవలసిన ఎరువును వేయకూడదన్నారు. కావున రైతు సోదరులు పొటాషియం నైట్రేట్ మూడున్నర గ్రాములు లీటర్ నీటికి యూరియా రెండు శాతం అనగా 20 గ్రాములు లీటర్ రెండింటికి లేదా డిఏపి ఒక శాతం 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పంటపై పది రోజుల వ్యవధిలో రెండు మూడు దఫాలుగా పిచికారి చేస్తే కొంతవరకు పంటను కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దాసరి మాధవి, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

సూక్ష్మ పోషక పదార్థాలు వాడాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని కావూరివారి పాలెం పంచాయతీలో బాపట్ల వ్యవసాయ కళాశాల అధ్యాపకులు వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటను ఆశించు ఆకుమచ్చ తెగుళ్ళు, పురుగుల నివారణ గురించి వివరించారు. ఆకులు పసుపు రంగులోకి మారకుండా సూక్ష్మ పోషక పదార్ధాలు వాడాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాధవ్, ఉషారాణి, కిరణ్, రవి ప్రకాష్, చీరాల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని నక్కబొక్కలపాడు గ్రామంలోని సాదినేని అంజయ్య, హైమావతి గోగినేని శ్రీనివాసరావు, హైమావతి కుమారుడు, కుమార్తె వివాహ మహోత్సవానికి అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. నూతన వధూవరులు సాదినేని ప్రసాదు,రాధికలను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

చీరాలలో పోలీసుల కార్డన్ సెర్చ్

విశాలాంధ్ర - చీరాల : సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశామని చీరాల ఒకటవ పట్టణ సిఐ సోమశేఖర్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ ప్రసాదరావు ఆధ్వర్యంలో విజిలీపేటలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సీఐ సోమశేఖర్ మాట్లాడుతూ పోలీసు,సెబ్ అధికారులు సంయుక్తంగా విజిలిపేటలో కార్డన్ సెర్చ్ నిర్వహించామని సరైన పత్రాలు లేని 18 ద్విచక్ర వాహనాలు,1ఆటోతో సహా మొత్తం 19 అనుమానిత వాహనాలను గుర్తించి సీజ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ సోమయ్య,ఎస్సైలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గ్యార్మీ జెండా చెట్టు ఆవిష్కరణ

విశాలాంధ్ర - యద్దనపూడి : పూనూరులో ఆదివారం నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు మహబూబ్ సుభాని గార్మి జెండా చెట్టు ఆవిష్కరిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా కడప 11వ పీఠాధిపతి హజరత్ ఖ్వాజీ సాయేషా అరిఫుల్లా హుస్సేన్ హాజరవుతారని తెలిపారు. గ్రంథ మహోత్సవం జరుగుతుందని రాత్రి 8 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసర గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఫుల్ జోష్ నింపిన వైసీపీ బస్సుయాత్ర

క్యాడర్ నూతనోత్తేజం
ఎన్నికల ప్రచారాన్ని తలపించిన వైనం

విశాలాంధ్ర - బాపట్ల : నియోజకవర్గంలో శనివారం జరిగిన సామాజిక సాధికారిత బస్సు యాత్ర వైసీపీ క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపింది. యాత్రలో భాగంగా మూడో రోజు బాపట్లలో జరిగిన బస్సుయాత్ర అత్యంత ఉత్సాహంగా జరిగింది. పార్టీ నేతలు, కార్యకర్తలు నూతనోత్తేజంతో యాత్రలో పాల్గొన్నారు. పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం కొడూరు చందోలు మీదగా కర్లపాలెం నుంచి బాపట్ల అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. ఎమ్మెల్యే కోన రఘుపతి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ బస్సుయాత్ర చేపడితే నారా లోకేష్ ఇది గాలి యాత్ర అంటూ చులకనగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. లోకేష్ ఇది గాలి యాత్ర కాదు దండయాత్ర అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. బీసీ, ఎస్టీలను తేలిక చేసి మాట్లాడుతున్న లోకేష్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. సీఎం జగన్‌ను పీకేస్తాం తేల్చేస్తాం అంటూ ఏదో చెత్త వాగుడు వాగుతున్నారని సీఎం జగన్ ఏమైనా మొక్క అనుకున్నారా పీకేయడానికి. సీఎం జగన్ ఒక వీరుడు, ధీరుడు, దమ్మున్న నాయకుడు విరుచుకుపడ్డాడు. ఎవరెన్ని పిల్లి మొగ్గలు వేసినా, ఎవరెన్ని పొత్తులు పెట్టుకున్నా గెలిచేది జగనే అని పేర్కొన్నారు. ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ అమరావతి పేరుతో చంద్రబాబు కుంభకోణం చేస్తే జగనన్న పేదల కోసం ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. నోటికాడి కూడు చంద్రబాబు లాక్కొన్నాడని రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం జగన్ ప్రభుత్వమే కావాలన్నారు. భావి తరాలకు బాటలు వేస్తున్న ఏకైక నాయకుడు జగన్ అని, కానీ పవన్‌ది అవకాశ రాజకీయాలని ధ్వజమెత్తారు. జగన్‌ను భయపెట్టే మగాడు పుట్టలేదని, భయపెడతానన్న లోకేశే భయపడుతున్నాడని ఎద్దేవా చేశారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ గత పాలకులకు భిన్నంగా పేదల కోసం జగనన్న పాలన సాగిందన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

గతంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే వాడుకున్నారని, కానీ బలహీనవర్గాలకు పెద్దపీట వేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే అని ఉద్ఘాటించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ బాపట్ల వైసీపీ అడ్డా అని ఇక్కడ రఘుపతిని కొనగలిగే వాడుగాని, ఓడించగలిగేవాడు గాని ఎవడూ లేడని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ పేదల గుండె చప్పుడు జగన్ మోహన్ రెడ్డి అని, జగనన్నతోనే సామాజిక విప్లవం సాధ్యమని చంద్రబాబువి మోసపూరిత రాజకీయాలని,రాష్ట్ర ప్రజల్ని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని సునీత చెప్పారు.ఈ కార్యక్రమంలో గుంటూరు-2 ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, బాపట్ల ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, బాపట్ల ఏఎంసీ చైర్మన్ డి ,సీతారామిరెడ్డి, బాపట్ల పట్టణ వైసిపి అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భవిష్యత్తు కార్యచరణపై దిశానిర్దేశం

విశాలాంధ్ర - రేపల్లె : తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘటితంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకట సుబ్బయ్య దిశానిర్దేశం చేశారు. టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 50 రోజులుగా టీడీపీ అధ్యక్షులు చంద్రబాబునాయుడును అక్రమ నిర్బంధంలో ఉంచిన విషయాన్ని వివరించారు.టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాబుపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా అండగా నిలబడటం అభినందనీయన్నారు. రిలే దీక్షలు,మోత మోగిద్దాం, జగనాసుర దహనం, న్యాయానికి సంకెళ్లు లాంటి వినూత్న నిరసన కార్యక్రమాల ద్వారా చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని ప్రజాల్లోనికి తీసుకువెళ్లటంలో తమవంతు కృషి చేశారని చెప్పారు. బాబును అక్రమ కేసులో ఇరికించి పార్టీ క్యాడర్‌ను భయభ్రాంతులకు గురిచేసి, చెల్లా చెదురు చేయాలని వ్యూహరచన చేసిన అధికార పార్టీ చర్యలను టీడీపీ శ్రేణులు తమదైన శైలిలో తిప్పికొట్టారని కొనియాడారు. ఇదే క్రమంలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి నిజం గెలవాలని చేస్తున్న బస్సు యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.ఈ నేపథ్యంలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నవంబర్ 1 నుండి తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న టీడీపీ నాయకులు,కార్యకర్తలు అందరూ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. దీనికి అనుగుణంగా మండల కన్వీనర్లు, భూత్‌స్థాయి, క్లస్టర్ యూనిట్ సభ్యులు పార్టీ నేతలు గ్రామ, పట్టణ స్థాయిలో ఓటర్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అనంతరం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ ఇరిగేషన్ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు తురకా వీరస్వామి,టీడీపీ సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి దివి రాంబాబు, టి.మల్లిఖార్జునరావు, జీపీ రామారావు,శివరామ కృష్ణ ఐటీడిపి పట్టణ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సూర్యరాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి గొంతు కోసి.. యాత్రలా..?

విశాలాంధ్ర - బాపట్ల : సామాజిక న్యాయానికి గొంతు కోసి సామాజిక బస్సు యాత్రలు ఎలా చేస్తారని టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ విమర్శించారు. పార్టీ కార్యాయలంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో వేగేశన మాట్లాడుతూ నా ఎస్సీ,నాఎస్టీ ,నా బీసీ అంటూ నయవంచన చేసి సామాజిక న్యాయానికి గొంతు కోసి సామాజిక బస్సు యాత్రలు చేసే హక్కు లేదన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఎక్కడ కూడా నిరసన ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించకుండా 30 యాక్టు ,144లు అమలు చేశారని .వైసీపీ బహిరంగ సమావేశాలకు,ర్యాలీలకు సెక్షన్‌లు అమలు కావా అని ప్రశ్నించారు. సామాజిక సాధికార బస్సు యాత్ర పేరుతో వైసీపీ చేపట్టిన యాత్రకు పోలీసులు బందోబస్తు దగ్గరుండి నిర్వహిస్తున్నారన్నారు. చట్టాలు వైసీపీకి చుట్టాలుగా పోలీస్ శాఖ వ్యవహరిస్తున్నరన్నారు.అంబేద్కర్ విదేశీ విద్యలో అంబేద్కర్ పేరు తొలగించి జగన్ విదేశీ విద్యగా మార్చి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు.బీసీల వెన్ను విరుస్తూ 10 శాతం రిజర్వేషన్ కోత కోసి రాజ్యాంగబద్ధ పదవుల రాకుండా చేశారు. తెదేపా ప్రభుత్వంలో బిసిలకు 30 పథకాలు,ఎస్సీలకు 27, ఎస్టీలకు 29,మైనారిటీలకు 11 మొత్తం 120 పథకాలు రద్దు చేసినందుకేనా సామాజిక సాధికార బస్సు యాత్ర అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాతా జయ ప్రకాష్ నారాయణ,సలగల రాజ శేఖర్ బాబు,తోట నారాయణ,తానికొండ దయాబాబు,ఫరీద్ మస్తాన్,గుడిపల్లి సాంబశివరావు,మందపాటి ఆంద్రేయ,పసుమర్తి యలమంద, పరిశా రమేష్ గౌడ్,సూరగాని శేఖర్,బొడ్డు గోవిందు, మోదుగుల శంకర్ రెడ్డి,మద్దాల ముసలయ్య,తాతా చిన్నబాబు, ఖాన్,హనుమాన్ జి,బూర్లె రామ సుబ్బారావు,ఐనంపూడి షాలెం రాజు,బసమయ్య,చాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

అప్రజాస్వామిక చర్యలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక చర్యలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు.తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి, నిరసనలు తెలుపకుండా విధిస్తున్న నిర్బంధాలు గురించి ఇంటింటికి తిరిగి,కరపత్రాలను అందించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.తెదేపా కార్యాలయంలో స్థానిక నాయకులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెదేపా ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని రానున్నది తెదేపా ప్రభుత్వమేనన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి : ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్‌లు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో మెగా వైద్య శిబిరంను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని టిటిడి కల్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రమేష్ హాస్పటల్ సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 8 మంది నిష్ణాతులైన వైద్యులు పాల్గొన్నారు.పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి కావలసిన మెడిసిన్ అందించారు. వైద్యులను, వైద్య పరీక్షలు నిర్వహించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది ఎంతో ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగమని 24 గంటలు విధులు నిర్వహించవలసి వస్తుందని,ఎక్కడ, ఏ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుని అక్కడ శాంతిభద్రతలను పరిరక్షించాల్సి ఉంటుందన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉన్న అనారోగ్య సమస్యలు పరీక్షించడానికి మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. స్కానింగ్, రక్త పరీక్షలు, ఈసీజీ, 2డిఎకో, మధుమేహ పరీక్షలు, బీపీ వంటి పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహించామన్నారు. మెగా వైద్య శిబిరంలో వైద్యులు తేజస్విని (కార్డియాలజీ), డాక్టర్.అజయ్ క్రాంతి, డాక్టర్ .మహీందర్ , డాక్టర్. సతీష్ ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఏఎస్ఐ మృతి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : అనుమా నస్పద స్థితిలో ఏఎస్ఐ మృతి చెందిన సంఘటన మండలంలోని సంగుపాలెం కోడూరు గ్రామం లో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. చందోలు ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం గతంలో సుమారు ఎనిమిది నెలల పాటు ఛందోలు పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహించిన దాస్ బదిలీ పై కొరిశపాడు పోలీస్ స్టేషన్ కు వెళ్లారు.శనివారం అర్ధరాత్రి సంగుపాలెం కోడూరు గ్రామంలో ఎనికేపల్లి మల్లీశ్వరి ఇంటి ముందు పడి ఏఎస్ఐ దాస్ మృతి చెంది ఉన్నాడు.ఈ విషయం తెలుసుకున్న చందోలు ఎస్ఐ రాజశేఖర్, సీఐ వేణుగోపాల్ రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

2024లో ముగియనున్న టీడీపీ చరిత్ర

- అవినీతి తండ్రి కోసం లోకేష్ ఆరాటం
- నీతి లేని నాయకురాలు పురందేశ్వరి
- కోనను మరోసారి గెలిపించండి
- సామాజిక సాధికార యాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : నందమూరి తారకరామారావు 1982లో స్థాపించిన స్థాపించిన తెలుగుదేశం పార్టీ చరిత్ర 2024లో చంద్రబాబుతో ముగియనుందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం కోడూరు గ్రామం నుంచి శనివారం సామాజిక సాధికార యాత్ర ప్రారంభమైంది.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి సామాజిక సాధికార యాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో 2024 లో జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవశ్యకతపై గ్రామస్థుల్లో అవగాహన కల్పించారు. బస్సు యాత్ర సంగుపాలెం కోడూరు గ్రామంలో కార్యకర్తల కోలాహలం మధ్య అత్యంత ఆర్భాటంగా ప్రారంభం అయ్యింది. ఛందోలు గ్రామంలో భగలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే గ్రామంలో మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఛందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు 14 ఏళ్ల పరిపాలనలో అతని కుటుంబానికి, ఆయన సామాజిక వర్గానికి తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిందల్లా మోసం, దగా,వంచన మాత్రమేనని స్పష్టంగా తెలుస్తోందన్నారు. చంద్రబాబును అరెస్టు చేసి 50 రోజులు గడుస్తున్నా ప్రజలు ఏ మాత్రం సానుభూతి చూపించకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. ప్రజలకు ఆయన ద్రోహం చేయడం కారణంగానే నేడు ప్రజల సానుభూతికి నోచుకోలేకపోతున్నాడన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన కొద్దిమంది, పార్టీకి చెందిన వారు మాత్రమే ప్రతిస్పందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇతర నాయకులు, జాతీయ స్థాయి నాయకులెవ్వరూ సానుభూతి చూపించే పరిస్థితి లేదన్నారు. వైకాపా 2019లో అధికారంలోకి వచ్చి కేవలం 53 నెలల కాలంలో బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అభివృద్ధి దేశంలో మరే ఇతర ప్రభుత్వాలు చేయలేదన్నారు. వైకాపా పాలనలో ఎన్నడూ లేనంతగా బడుగు బలహీన వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. నాయకుడు ప్రజలకు ఏ మేరకు మేలు చేస్తే, ఎంత ప్రేమను పంచితే ప్రజలు తిరిగి అంతగా ఆ నాయకుడిని ప్రేమను పంచుతారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంచిన ప్రేమకు ప్రతిఫలంగా నేడు ఆయనకు ఆయన ప్రతినిధులైన, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులకు ప్రజలు తమ ప్రేమను పంచుతున్నారని, మద్దతుగా నిలుస్తున్నారన్నారు. సామాజంలో అభివృద్ధి చెందిన సామాజిక వర్గాలకు ధీటుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అభివృద్ధి చేశారని, ఆ అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో సామాజిక సాధికార బస్సు యాత్ర చేపడుతున్నారని తెలిపారు. వైఎస్సార్సీపీ పెత్తందార్ల పార్టీ కాదు, పేదల పార్టీ అని, పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచిన పార్టీ అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరూపించారన్నారు. వైకాపా 175కి 175 స్థానాలూ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

అవినీతి తండ్రి కోసం లోకేష్ ఆరాటం

అవినీతికి పాల్పడి జైలు పాలైన తన తండ్రి చంద్రబాబును విడిపించేందుకు ఏ విధంగా వ్యవస్థల్ని మేనేజ్ చేయాలన్న ఆలోచన తప్ప లోకేష్ కు ప్రజల బాగోగుల కోసం ఎప్పుడూ ఆయనకు ఆలోచన లేదని, కనీస నాయకత్వ లక్షణాలు లేని వ్యక్తి లోకేష్ అని అన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కూడా ప్రజల కోసం ఆలోచించింది లేదన్నారు.

అభివృద్ధిని చూసి అసూయ చెందుతున్న విపక్షాలు

వైకాపా 30 లక్షల ఇళ్ల స్థలాలు, 22 లక్షల ఇళ్ల నిర్మాణాలు, ఇంటింటికీ పెన్షన్, ఇంటింటికీ రేషన్ సరఫరా, 2.38 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజలు ఖాతాల్లోకి నేరుగా జమ చేసిన పార్టీ అని, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చూసి వైకాపాకు ఓటు వేయాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో 50శాతం పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఇచ్చారని, అందులోనూ మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న పార్టీ కావడంతో ఎక్కువ శాతం నామినేటెడ్ పదవులు మహిళలకే ఇచ్చారన్నారు.

పురందేశ్వరి నిలకడ నీతిలేని రాజకీయ నాయకురాలు

బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి నిలకడలేని రాజకీయ నాయకురాలని, ఆమె గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేశారని, ఇప్పుడు బీజేపీలో పనిచేస్తున్నారని, ఆమెకు నైతిక విలువలు, సిద్ధాంతాలు లేదని అన్నారు. ఆమెకు తెలిసిందల్లా ఆమె కుటుంబం, బంధువర్గం, సామాజిక వర్గం మాత్రమేనని ప్రజల కోసం ఏ మాత్రం అవగాహన లేని వ్యక్తి పురందేశ్వరి అన్నారు. తనపైనా, వైకాపా లోక్ సభ ఫ్లోర్ లీడర్ మిథున్ రెడ్డి పైన అర్థం లేని ఆరోపణలు చేయడం కాదని, దమ్ముంటే ఆధారా లతో ముందుకు రావాలని, కోర్టులకు కూడా ఆశ్రయించవచ్చన్నారు.

కోన రఘుపతిని మరోసారి గెలిపించాలి

కోన రఘుపతి బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం గొప్పగా పనిచేశారని, అందరూ ఆయన్ను కలిసికట్టుగా గెలిపించుకోవాలని కోరారు. బాపట్ల అభివృద్ధి కోసం కోన ఎంతో చేశారని ప్రజలంతా గుర్తించుకోవాలన్నారు. గతం కంటే మిన్నగా కోనాను అక్కున చేర్చుకోవాలన్నారు. జగన్మోహన్‌రెడ్డిని సీఎంగా కోన రఘుపతిని ఎమ్మెల్యేగా గెలుపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం రైస్ మిల్లర్ల సంఘం, పాస్టర్ల, సంఘం, లాయర్ల సంఘం, రైతు సంఘం సభ్యులు విజయసాయి రెడ్డిని కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్,రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎంపి నందిగం సురేష్ ఎమ్మెల్యే కోన రఘుపతి, మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

హరనాథ్‌బాబును కలిసిన అంజుమన్ కమిటీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఇటీవల నూతనంగా ఎన్నికైన నిజాంపట్నం అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ పీరా, వైస్ ప్రెసిడెంట్ షేక్ సర్దార్ (మేస్త్రీ) లు అంజుమన్ కమిటీ సభ్యులతో కలిసి శనివారం నిజాంపట్నంలో ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు ను అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మోపిదేవి హరనాథ్ బాబు ను అంజుమన్ కమిటీ వారు ఘనంగా సత్కరించారు.నిజాంపట్నం అంజుమన్ కమిటీ వారు తనను కలవడం సంతోషంగా ఉందని మోపిదేవి హరనాథ్ బాబు అన్నారు.నిజాంపట్నం గ్రామం పరిధిలో ముస్లింలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హరనాథ్ బాబు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ అంజుమన్ ప్రెసిడెంట్ ఖాదర్ వలీ, బాపట్ల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, గ్రామ పెద్దలు తాజుద్దీన్, నజురుద్దీన్, సలీం, ఫారూఖ్ మేస్త్రీ, మహమ్మద్ గౌస్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - రేపల్లె : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని వైసీపీ ఇంచార్జీ కనపర్తి రవికిరణ్ తెలిపారు.మండలంలోని పేటేరు పంచాయతీ పరిధిలోని రెండవ సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంపులో రవికిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనేది, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు.ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు, దీర్ఘకాలిక వ్యాధులతో భాదపడేవారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం శిబిరంలో ఐసిడిఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని పరిశీలించారు. సమతుల పౌష్టిక ఆహారం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ మేరకు ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఆరోగ్య సురక్షా సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు, సచివాలయ సిబ్బంది వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

విశాలాంధ్ర - వేమూరు : నియోజకవర్గంలో ఓటర్ల తుది జాబితాను ప్రకటించారని వేమూరు తాసిల్దార్ నాగరాజారావు తెలియజేశారు.నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో లక్ష 90,817 ఓట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.మొత్తం 233 పోలింగ్ బూత్‌లో పురుషులు 92,508 మంది మహిళలు 98,102 మంది ఓట్లు ఉన్నాయన్నారు.చుండూరు మండలంలో 36,698, అమృతలూరు మండలంలో 36,383 మంది, వేమూరు మండలంలో, 33,143, కొల్లూరు మండలంలో43,342, భట్టిప్రోలు మండలంలో 41,051 ఓట్లు ఉన్నట్టు వివరించారు.ఇందుకు సంబంధించి ఓటర్ల పరిశీలన నిమిత్తం ఆయా బూత్‌ల పరిధిలోని బిఎల్ఓలకు జాబితాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఓటు కోల్పోయిన వారు తిరుగి ఓటు పొందేందుకు కూడా అవకాశం ఉందని తాసిల్దార్ నాగరాజారావు తెలియజేశారు.

డాక్యుమెంట్ పోయినవి

జమ్రుద్ సుల్తానా, భర్త సయ్యద్ జానీబాషా అను నేను బాపట్ల జిల్లా, పిట్టలవానిపాలెం మండలం, చందోలు గ్రామం నివాసినై యున్నాను. అయితే చందోలు సెంటర్ నందు జిరాక్స్ కోసం వెళుచుండగా దస్తావేజులు పోయినవి. ఎంత వెతికిననూ కనిపించలేదు. **డాక్యుమెంట్ నెంబరు : 499/2002,** సర్వే నెంబర్లు : **699/3, 690/8, 9, 11,** ఎవరికైనా దొరికిన యెడల సెల్ : **99499 09309** నెంబరు తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు పిరమిల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచివారి సూచనలు పొంది ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునదేమనగా, 1)చుండూరి రాజ్యలక్ష్మి,భర్త. నాగాంజనేయులు మరియు 2)చుండూరి మంజుల, భర్త.మురళీ కృష్ణ గార్లు షెడ్యూలు దాఖలా ఆస్తులను తనఖాగా వుంచి ఋణం కొరకు సంప్రదించినారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులలో అయిటం నెం.1ను చుండూరి నాగాంజనేయులు, తండ్రి. వెంకటేశ్వర్లు మరియు అతని సోదరుడు చుండూరి మురళీకృష్ణ గార్లు జాయింటుగా చ.గ.282 ఖాళీ స్థలమును 1)కరణం కనక కుమారి, భర్త. లేటు రామకృష్ణారావు మరియు ఆమె కుమారులు, 2) కరణం లక్ష్మీ వెంకట రంగారావు, 3) కరణం కార్తీక్, 4) కరణం సుధాకరరావు, తండ్రి. రంగారావు వద్ద నుండి విక్రయ ద.నెం.1067/2016 యస్.ఆర్.ఓ. చీరాల ద్వారా కొనుగోలు చేసినారని మరియు అయిటం నెం.2 ఆస్తి చ.గ.44-66లు ఖాళీ స్థలమును లేటు అచ్యుతిని వెంకట సుబ్బారావు గారి కుమారుడు అచ్యుతిని హరనాథమురళీ మార్కండేయనటరాజేశ్వరరావు మరియు లేటు అచ్యుతుని శ్రీరామచంద్రరావు గారి భార్య అచ్యుతుని వనజకుమారి గార్ల వద్ద నుండి విక్రయ ద.నెం. 2245/2016 యస్.ఆర్.ఓ. చీరాల ద్వారా కొనుగోలుచేసి అనుభవించుచున్న ఆస్తి అని అట్టి ఆస్తిని పై తెలిపిన చుండూరి రాజ్యలక్ష్మి మరియు చుండూరి మంజుల గార్లకు దఖలు దస్తావేజుల ద్వారా సంక్రమించినదని అట్టి ఆస్తిపై ఋణం కొరకు నాక్లయింటును సంప్రదించియున్నందున ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు వగైరాలు వున్నయెడల 7 రోజులలోపు తెలియ జేయగలరు. గడువులోగా ఎట్టి క్లయిములు రానియెడల షెడ్యూలు ఆస్తిని నిష్పేచి ఆస్తిగా భావించి నాక్లయింటు ఋణం మంజూరు చేయుదురని తెలియజేయడమైనది.

షెడ్యూలు: అయిటం నెం.1:ప్రకాశం డీు, ప్రస్తుతం బాపట్ల డీు, చీరాల సబ్.డీు, వేటపాలెం మం& పంచాయితీ, 10వ బ్లాకు, బంధువారి వీధిలోని డోర్.నెం.10-71, వేటపాలెం గ్రామ సర్వే నెం.197 గ్రామ ఖంతంలోని ప్రస్తుత కొలత ప్రకారం చ.గ.282లు ఖాళీ నివేశనా స్థలమునకు **హద్దులు.తూర్పు:** శ్రీలక్ష్మీగణపతి అపార్టుమెంటు వారి గోడ హద్దు అ.51.4లు, **దక్షిణం:**నాళం శ్రీరామమూర్తి వగైరాల ఆస్తి హద్దు అ.12.9లు అక్కడ నుండి **తిరిగి తూర్పు:**డిటో వారి ఆస్తి హద్దు అ.1.9లు అక్కడ నుండి **తిరిగి దక్షిణం:**డిటో వారి ఆస్తి హద్దు అ.74.6లు పంచాయితి రోడ్డు హద్దు అ.29లు,**పడమర:**పంచాయితీ రోడ్డు హద్దు.**ఉత్తరం:** అచ్యుతుని సుబ్బారావు వగైరాల ఆస్తి హద్దు.అ. 40.10లు అక్కడ నుండి **తిరిగి తూర్పు:**డిటో వారి ఆస్తి హద్దు అ8.3లు అక్కడ నుండి **తిరిగి ఉత్తరం:**డిటో వారి ఆస్తి హద్దు అ.34.6లు అక్కడ నుండి **తిరిగి పడమర:**డిటో వారి ఆస్తి హద్దు అ35.8లు అక్కడ నుండి **తిరిగి ఉత్తరం:**వంకా వరప్రసాదరావు గారి గోడ హద్దు అ14లు,యీ హద్దుల మధ్యగల 282చ.గలు ఖాళీ నివేశన స్థలము యీ స్థలమునకు పడమరన గల పంచాయితి రోడ్డు ద్వారా సమస్త రాకపోకలు చేసికొను హక్కులు సమస్త యీజిమెంటు హక్కులతో సహా.

అయిటం నెం.2: (వి.ద.నెం.2245/2016): - డిటో గ్రామ సర్వే నెం.197రు గ్రామ ఖంతంలోని ప్రస్తుత కొలతల ప్రకారం చ.గ. 44.66లు ఖాళీ నివేశనా స్థలమునకు **హద్దులు. తూర్పు:** చుండూరి నాగాంజనేయులు, చుండూరి మురళీకృష్ణ గారి స్థలము హద్దు, అ.15.7లు, **దక్షిణం:**చుండూరి నాగాంజనేయులు, చుండూరి మురళీకృష్ణ గారి స్థలము హద్దు, అ.34.6లు, **పడమర:** చుండూరి నాగాంజనేయులు, చుండూరి మురళీకృష్ణ గారి స్థలము హద్దు, అ.6.9లు,**ఉత్తరం:**అచ్యుతిని హరనాథ మురళీ మార్కండేయ నటరాజేశ్వర రావు మరియు అచ్యుతుని వనజకుమారి గార్ల స్థలము హద్దు, అ.37.6.

కె. ప్రమీల, అడ్వకేట్
చంద్రమౌళీనగర్, గుంటూరు. సెల్: 9985037449
గుంటూరు తేది: 28-10-2023